మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :132 | శనివారం 12 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## మా ప్రభుత్వం వచ్చాక కార్మికుల సంక్షేమంలో రాజీలేదు -మంత్రి శ్రీధర్ బాబు


2 లో

నేతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
వేములవాడ ఆలయానికి నిధుల కేటాయింపుతో ధార్మిక అభివృద్ధికి బాసట
విద్య, పరిశ్రమల పరిరక్షణపై బీఆర్ఎస్‌పై మంత్రి ఘాటు విమర్శలు

# ఏపీ నీటి దోపిడిని అడ్డుకోండి.

## కృష్ణా బోర్డుకు తెలంగాణ లేఖ


2 లో

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి మరిన్ని నీళ్లు దోచుకునేందుకు ఏపీ లైన్ క్లియర్ చేసుకుంటున్నది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ కెపాసిటీని లక్షన్నర క్యూసెక్కులకు పెంచుకున్న పొరుగు రాష్ట్రం.. దాని కింద నిర్మించిన శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్ (ఎస్ఆర్ఎంసీ) ద్వారా పూర్తి స్థాయిలో నీటిని తరలించుకుపోయేందుకు వీలుగా వారం నుంచి లైనింగ్ పనులను స్పీడప్ చేసింది
శ్రీశైలం రైట్ మెయిన్‌కెనాల్‌కు ఏపీ చేపడ్తున్న లైనింగ్ పనులను కృష్ణా బోర్డు అడ్డుకోకపోవడంపై తెలంగాణ తీవ్రంగా స్పందించింది. లైనింగ్ పనులను ఆపాలంటూ ఇప్పటికే 2023 సెప్టెంబర్, 2024 జులైలో రెండు సార్లు ఫిర్యాదు చేసినా బోర్డు స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసింది. లైనింగ్‌పనులను చేపట్టకుండా ఏపీని ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ మేరకు గురువారం కేఆర్ఎంబీకి ఈఎన్సీ అనిల్‌కుమార్‌లేఖ రాశారు. 1960 సెప్టెంబర్ తర్వాత చేపట్టిన అన్ని ప్రాజెక్టులకూ ఇన్‌సైడ్ బేసిన్‌అవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాలని బచావత్ ట్రిబ్యునల్ అవార్డు స్పష్టం చేసిందని గుర్తు చేశారు.

## ఏప్రిల్ 17 లోపు బీఆర్ఎస్ సభ అనుమతిపై నిర్ణయం తీసుకోండి: హైకోర్టు


2 లో

బీఆర్ఎస్ వరంగల్ సభ అనుమతిపై వారం రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వరంగల్ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఈ పిటిషన్ పై ఏప్రిల్ 11న హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ అనుమతిపై పరిశీలిస్తున్నామని .. వారం రోజుల్లో సభ అనుమతి పై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

# హెచ్‌సీయూ భూముల వెనక 10 వేల కోట్ల భారీ స్కామ్..

- రేవంత్‌కు బీజేపీ ఎంపీ సపోర్ట్
- కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే
- అటవీ భూమిని అమ్మడమే తప్పు.. నీది కాని భూమిని అమ్మడం ఇంకా పెద్ద తప్పు : కేటీఆర్


2 లో

కొద్ది రోజులుగా హెచ్‌సీయూ భూముల వ్యవహారం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. హెచ్‌సీయూ భూములు పరిరక్షించాలంటూ విద్యార్థులు ఆందోళనకు దిగగా.. ఆ భూములు తమవే అని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. హెచ్‌సీయూ భూముల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. అలాగే ఈ భూములకు సంబంధించి ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నాయి. తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు.

హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఒక బీజేపీ ఎంపీ సపోర్ట్‌తో రేవంత్ రెడ్డి.. హెచ్‌సీయూ భూముల కుంభకోణానికి తెరతీశారని వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి పాలన అంటేనే.. మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడమనే త్రీడీ విధానంతో పేదల బతుకులను కాంగ్రెస్ నాశనం చేస్తోందని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం..

## కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలి: ఎమ్మెల్సీ కవిత

బహుజనుల సాధికారతకు ప్రతీకగా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్టించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటు సాధనకై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామన్నారు. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో తొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్నారు.


2 లో

# మూసీ పునరుజ్జీవంపై వేగం పెంచాలి

- మూసీ పునరుజ్జీవన పనుల్లో వేగం పెంచాలని సీఎం ఆదేశం
- మీర్ అలం ట్యాంక్ బ్రిడ్జి నిర్మాణం - జూన్‌లో టెండర్లు, ఐలాండ్ జోన్‌కి కొత్త రూపు
- పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దే బర్డ్స్ పారడైజ్, థీమ్ పార్క్, వెడ్డింగ్ డెస్టినేషన్‌లు



**మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్తో పాటు మీర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మీర్ అలం ట్యాంక్పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.**

శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్తో పాటు మూసీ రివర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.మీర్ అలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్లో వివిధ చోట్ల ఐలాండ్లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు.

2 లో

## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో


- ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు.

2 లో

## నేటిమాట

"సమస్యలను ఎదుర్కొనడం ద్వారా మాత్రమే మనం నిజమైన మార్గాన్ని కనుగొంటాం."



-పి.వి. నరసింహారావు

# అవినీతికి కేరాఫ్ స్కాంగ్రెస్

## -స్వేచ్ఛ ఎక్కువే... దోపిడీ ఎక్కువే

కాంగ్రెస్ పార్టీ అంటేనే కుంభకోణాలకు అడ్డాగా మారింది. ఆ పార్టీలో నాయకులకు స్వేచ్ఛ ఎక్కువే దోచుకోవడం ఎక్కువే అన్నట్లు మారింది. అధికారం వచ్చిందంటే ఎంత ఎక్కువ మొత్తంలో దోచుకోవాలా.. స్విస్ బ్యాంక్ లో దాచుకోవాలా అని చూడడం ఆ నాటి నుంచి ఆనవాయితీగా వస్తుంది. గతంలో ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ వందల కోట్లలో అవినీతి ఉండేది. ఇప్పుడైతే లక్షల కోట్లకు చేరింది. కుంభకోణాల్లో కాంగ్రెస్ చరిత్ర సృష్టిస్తోంది.



మహారాష్ట్రలో ఆదర్శ్ కుంభకోణం, రాజస్థాన్ లో కుంభకోణాలు, ఢిల్లీ లో అప్పటి సీఎం షీలా దిక్షిత్ స్కాం లు, సోనియా గాంధీ, రాబర్ట్ వాద్రా ప్రమేయంతో 2జీ స్కాం, కామన్ వెల్త్ గేమ్స్ స్కాం, బొగ్గు కుంభకోణం ఇలా ఎన్నో జరిగాయి. నల్లధనం దాచుకున్న భారతీయుల మెదటి జాభితాను వీకులీక్స్ విడుదల చేసింది చూస్తే ఎంత పెద్ద మొత్తంలో అవినీతి జరిగి ఉంటుందో అర్థం అవుతుంది. కేవలం మెదటి జాబితాలో ఉన్న 24 మంది దోచుకుని దాచుకున్న సొమ్ము సుమారు 1.3 ట్రిలియన్ లు పన్ను ఎగగొట్టేందుకు స్విస్ బ్యాంక్ లో దాచుకున్నారు. అభివృద్ధి కరమైన దోచుకున్న వాల్లు మాత్రం దర్జాగా ఉన్నారు. ఇంత డబ్బు అవినీతికి గురి కాకుంటే మన దేశం సూపర్ పవర్ దేశంగా మారి ఉండేది.

2 లో

# హెచ్‌సీయూ భూముల వెనక 10 వేల కోట్ల భారీ స్కామ్..

**మొదటి పేజీ తరువాయి**

అటవీ భూమిని అమ్మాలని రేవంత్ ప్రభుత్వం చూస్తోందన్నారు. నామమాత్రపు జీవోతో అమ్మకానికి పేపర్లు రాసిచ్చారన్నారు. రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ఆ భూమి విలువ రూ.5,239 కోట్లు అని చెప్పుకొచ్చారు. ఆ భూమి విలువ రూ.30 వేల కోట్లు అని ప్రభుత్వం చెబుతోందని.. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారని వ్యాఖ్యలు చేశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. అతిపెద్ద కుంభకోణం అని వ్యాఖ్యలు చేశారు. తమది కాని భూమిని టీజీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుంది అని మాజీ మంత్రి ప్రశ్నించారు. స్కామ్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆర్‌బీఐకి ఫిర్యాదు చేస్తామన్నారు. స్కామ్‌లో రేవంత్ రెడ్డికి సహకరిస్తుంది బీజేపీనే అని ఆరోపించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక క్విడ్ ప్రోకో ఉందన్నారు. సదరు బీజేపీకి రేవంత్ రెడ్డి కొన్ని లాభాలు చేయబోతున్నారన్నారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటికేషన్ ల్యాండ్‌కు ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం..

**మొదటి పేజీ తరువాయి**

కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు వివరించారు.

హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.), రాయదుర్గం–కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్–చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్–పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీ నగర్–హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీరాన్పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. హెచ్‌ఎండీఏతో పాటు ఎఫ్ఎస్డీఏ ను (ఫ్యూచర్ సిటీ డెవెలప్‌మెంట్ అథారిటీ)ని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని చెప్పారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం.. కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలి: ఎమ్మెల్సీ కవిత

**మొదటి పేజీ తరువాయి**



దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటుకు సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలన్నారు. కుల గణన వివరాలను గ్రామ పంచాయతీల వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమని సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తమ నమ్మకమని తెలిపారు. కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు చేయాల్సిందేనన్నారు. ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు.

దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## మా ప్రభుత్వం వచ్చాక కార్మికుల సంక్షేమంలో రాజీలేదు -మంత్రి శ్రీధర్ బాబు

మంత్రి శ్రీధర్ బాబు శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలోని లక్ష్యాలను స్పష్టంగా వెల్లడించారు. సిరిసిల్లను నేతన్నలకి నిలయంగా అభివర్ణిస్తూ, రాష్ట్రంలో చేనేత కార్మికుల బతుకులకు ఉజ్వల భవిష్యత్ అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. దేశవ్యాప్తంగా చేనేత రంగానికి గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

వేములవాడ ఆలయం గురించి ప్రస్తావిస్తూ, ఇది దేశ నలుమూలల నుండి భక్తులు తరలి వచ్చే పవిత్ర క్షేత్రమని అన్నారు. ఇలాంటి ధార్మిక క్షేత్రాల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా తీసుకుంటోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వాగ్దానాలు చేసి కూడా ఒక్క రూపాయి కూడా ఆలయానికి మంజూరు చేయలేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి ప్రకటనలూ లేకుండానే బడ్జెట్ లో నేరుగా వేములవాడ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిందని తెలిపారు.

పరిశ్రమల పరిరక్షణపై మంత్రి ఘాటుగా స్పందిస్తూ, పరిశ్రమల ఆధారంగా జీవనం సాగించే కార్మికులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, రాజీలేని విధంగా ఆ దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.

విద్యా రంగంపై కూడా ఆయన తీవ్రమైన విమర్శలు చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యను పూర్తిగా విస్మరించిందని, విద్యారంగం మునుపటి గొప్పతనాన్ని కోల్పోయిందని అన్నారు. అయితే శాతవాహన విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన ఘనత మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని గుర్తు చేశారు.

బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ, అపనిందలు, తప్పుడు ప్రచారాలు చేయడం వారికి అలవాటైపోయిందని మంత్రి ఆరోపించారు. హైద్రాబాద్ యూనివర్సిటీ భూముల విషయాన్ని ప్రస్తావిస్తూ, నగర మధ్యలో ఏనుగులు తిరుగుతాయా అంటూ తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల్లో భ్రమలు సృష్టించారని పేర్కొన్నారు.

తమ ప్రభుత్వ ధ్యేయాలు చాలా స్పష్టంగా ఉన్నాయనీ, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, నేతన్న సంక్షేమం, ధార్మిక క్షేత్రాల అభివృద్ధి వంటి అంశాలపై కేంద్రీకరించి పాలన సాగిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా పాలన సాగిస్తున్నామని తెలిపారు.

## హెచ్ సీయూ భూ వివాదంలో.. మొదటి ముద్దాయి కాంగ్రెస్.. రెండో ముద్దాయి బీఆర్ఎస్

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల తీరుపై మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. సెంట్రల్ యూనివర్సిటీ నెలకొన్న భూ వివాదం విషయంలో మొదటి ముద్దాయి కాంగ్రెస్ పార్టీ అయితే.. రెండవ ముద్దాయి బీఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిల ఆత్మీయ అభినందన సభ బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ... పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు సెంట్రల్ యూనివర్సిటీ భూములను దొడ్డి దారిన అన్యాక్రాంతం చేసిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. హెచ్ సీ యూ భూముల విషయంలో బీజేపీ ఎంపీకి ప్రమేయం ఉందని ఆరోపణలు చేయడం కాదు.. ఎవరు అన్నది బహిర్గతం చేయాలి.. ఆధారాలను బయట పెట్టాలన్నారు.

బీజేపీ నాయకులపై బురద జల్లే ప్రయత్నాలను బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని హితవుపలికారు. గతంలో కాంగ్రెస్ జెండా పై గెలిచిన నాయకులు గులాబీ పార్టీలో చేరారని.. నేడు గులాబీ జెండా పై గెలిచిన నాయకులు కాంగ్రెస్ లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలది విడదీయరాని బంధం అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన.. 15 నెలల కాంగ్రెస్ పాలన చూసిన ప్రజలు రాష్ట్రంలో బీజేపీకి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయే ఇందుకు నిదర్శనమే అన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఎగురబోయేదీ కాషాయ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేట గడ్డ మీద కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఇద్దరు ఎమ్మెల్సీలు, ఎంపీ త్రిమూర్తులు మాదిరి అండగా నిలిచి గెలిపించుకుంటామని కార్యకర్తలకు భరోసా నిచ్చారు.

సీఎం పై అధిష్టానానికి నమ్మకం లేదు.. మంత్రులతో సఖ్యత లేదు..

రాష్ట్రంలోని బీజేపీని అడుగు పెట్టనివ్వబోమని సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నాడని ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఎద్దేవ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో ఎంపీ, సీఎం రేవంత్ రెడ్డి ఇదివరకు ప్రాతినిధ్యం వహించిన మల్కజ్ గిరి ఎంపీ స్థానం, ఎంపీ ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇంచార్జ్ తీసుకున్న ఎంపీ స్థానం, అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో గెలిచింది కాషాయ జెండానే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి మంత్రుల మధ్య సఖ్యత లేదు.. అధిష్టానానికి సీఎం పై నమ్మకం లేదన్నారు. అధిష్టానం దూతలు సెక్రటేరియట్ లో సమీక్షలు నిర్వహించే పరిస్థితులు రాష్ట్రంలో నెలకున్నాయని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసీ పునరుజ్జీవంపై సమీక్ష.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్తో పాటు మీర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మీర్ అలం ట్యాంక్పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్తో పాటు మూసీ రివర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మీర్ అలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్లో వివిధ చోట్ల ఐలాండ్లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు.

సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్ కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్ను ఏర్పాటు చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్ తో పాటు పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హెటల్స్ అందుబాటులో ఉండాలని సూచించారు. ట్యాంక్ లో నీటిని శుద్ధి చేయటంతో పాటు ఐలాండ్ ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

మీర్ అలం ట్యాంక్లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీ తో పాటు పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలని, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

## పంట నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతన్న, నేతన్నలే అగ్ర ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం సంకల్పంతో పని చేస్తోందని, రైతన్నలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇప్పటికే అనేక నిర్ణయాలు తీసుకున్నామని ఆయన తెలిపారు. గత పదేళ్లలో రాష్ట్రాన్ని విధ్వంసం తాకినప్పటికీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికే 33 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీని అమలు చేసినట్లు తెలిపారు. రైతుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, ఈ సంవత్సరం జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విత్తనాల పంపిణీ ప్రభుత్వమే చేపట్టనుందని వెల్లడించారు. రైతులు అనుమతి లేని కంపెనీల విత్తనాలు, లూజ్ విత్తనాలు తీసుకోకుండా, ప్రభుత్వం అందించే నాణ్యమైన విత్తనాలే వాడాలని సూచించారు. కల్తీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

చేనేత రంగం గుండె చప్పుడు ఆగకూడదని, నేతన్నల కన్నీరు తుడిచేలా ప్రభుత్వం అన్ని శాఖలకూ టెస్కో ద్వారా కొనుగోళ్లను తప్పనిసరి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల వద్ద నుంచే కొనుగోలు చేస్తామని, ఈ విధంగా నేతన్నల ఆర్థిక స్థితిని మెరుగుపరచే ప్రయత్నాలు కొనసాగుతాయని చెప్పారు. వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

ఇక ఉపాధి అవకాశాల విషయానికి వస్తే, జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారు తిరిగి తమ సొంత రాష్ట్రమైన తెలంగాణకు రావాలన్న ఉద్దేశంతో ఉద్యోగావకాశాలను మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. రానున్న నాలుగేళ్లలో తెలంగాణను దేశంలో ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చుపెట్టే సొమ్ముతో కేంద్ర పథకాలు నడుస్తున్నాయన్నారు. అయినా కేంద్రమంతటా తమ ఫోటోలు పెట్టించుకుంటున్నారని, ప్రజల సొమ్ముతో ప్రజలకే మేలు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ పథకాలు ఎవరి వ్యక్తిగత సంపత్తి కాదని, ఇవి ప్రజల హక్కు అన్నారు.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఏ మాత్రం నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు. ఇప్పటికే పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఒక్కొక్క రైతు గుండెల్లో భరోసా నింపేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## ఏప్రిల్ 17 లోపు బీఆర్ఎస్ సభ అనుమతిపై నిర్ణయం తీసుకోండి :హైకోర్టు

ఏప్రిల్ 17 లోపు సభ అనుమతి పై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది హైకోర్టు. ఈ మేరకు వరంగల్ పోలీసులకు నోటీసులు జారీ చేసింది . అనంతరం తదుపరి విచారణ ఏప్రిల్ 17 కి వాయిదా వేసింది కోర్టు.

25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఏప్రిల్ 27 న హనుమకొండలోని ఎల్కతుర్తిలో సిల్వర్ జూబ్లీ బహిరంగ సభకు ప్లాన్ చేసింది. ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు సభ నిర్వహిస్తామని బీఆర్ఎస్ తెలిపింది. దీనికి పోలీసులు అనుమతి నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు.. సభ అనుమతిపై వారం రోజుల్లో తేల్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకులపై మాజీ సీఎం కేసీఆర్ జిల్లాల వారీగా భేటీ అయ్యారు. భారీగా జనసమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.



## అవినీతికి కేరాఫ్ స్కాంగ్రేస్

### -స్వేచ్ఛ ఎక్కువే... దోపిడీ ఎక్కువే

**మొదటి పేజీ తరువాయి**

దేశ విభజన జరిగినప్పుడు, పాకిస్తాన్, కాశ్మీర్(పీఓకే) ను ఆక్రమించున్నప్పుడు ప్రభుత్వం, ముంబై దాడులు జరిగినప్పుడు, చైనా మన భూ బాగాన్ని లాక్కున్నప్పుడు, భోఫార్స్ కుంబకోణం జరిగినప్పుడు, సైనికుల యూనిఫామ్స్ డబ్బులు లాక్కున్నప్పుడు, సిక్కు సోదరులను ఊచ కోత కోసినప్పుడు, అస్సాం లో హిందువులు రక్తం చిందించినప్పుడు, కామన్ వెల్త్ స్కాం జరిగినప్పుడు, బొగ్గు కుంభకోణం జరిగినప్పుడు, దూరదర్శన్ మోనో నుండి సత్యం శివం సుందరం తీసివేసినప్పుడు, భారతీయ కరెన్సీ పై నుండి సత్యమేవ జయతి తొలగించినప్పుడు, ఓ వెదవ వందేమాతరాన్ని అవమానించినప్పుడు, మన దేశం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని మీకు చేరవేస్తామని తల్లి కొడుకులు చైనాతో రహస్య ఒప్పందం చేసుకున్నప్పుడు, ముంబై దాడులు నిరంతరం కాశి తో సర్జికల్ స్ట్రైక్ చేయడానికి సర్వం సిద్ధం చేసుకున్న మన త్రివిద దళాలకు అనుమతి నిరాకరించినప్పుడు ఏ ప్రభుత్వం అధికారం ఉంది. అవినీతికి పాల్పడిన ప్రభుత్వం ఏది అనేది ప్రజలకు అర్థమవుతూనే ఉంది.



## స్విస్ బ్యాంక్ ఖాతా జాబితా నల్లధనం...

**స్విస్ బ్యాంకుల్లో నల్లధనాన్ని కలిగి ఉన్న భారతీయుల మొదటి జాబితాను వికీలీక్స్ విడుదల చేసింది !**

### మొదటి 24 పేర్లు క్రింది విధంగా ఉన్నాయి... (మొత్తాలు డాలర్లలో)

1) ఇమ్రాన్ షేక్ (56800000000000) 56.8 లక్షల కోట్లు (లక్షల కోట్లు) యూ ఎస్ డాలర్స్ = రూ .4089 లక్షల కోట్లు
2) A.రాజా (780000000000) 0.78 లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ. 56 లక్షల కోట్లు
3) రాహుల్ గాంధీ (15800000000000) 15.8 లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..1136 లక్షల కోట్లు
4) శరద్ పవార్ (8200000000000) 8.2 లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..590 లక్షల కోట్లు
5) పి.చిదంబరం (15040)
6) దిగ్విజయ్ సింగ్ (2890000000000) 2.89 లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..208లక్షల కోట్లు
7) అహ్మద్ పటేల్ (900000000000) 0.9లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..64.8లక్షల కోట్లు
8) జయలలిత (1500000000000) 1.5 లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..108లక్షల కోట్లు
9) హరీష్ రావత్ (7500000000000) 7.5లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..540లక్షల కోట్లు
10) కపిల్ సిబల్ (2800000000000) 2.8లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..201లక్షల కోట్లు
11) సురేష్ కల్మాడి (590000000000) 0.59%బాఎజ% యూ ఎస్ డాలర్స్, రూ..42.4లక్షల కోట్లు
12) అశోక్ గెహ్లాట్ (22000000000000) 22లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..1584 లక్షల కోట్లు
13) అశోక్ చౌహాన్ (7688800000000) 7.6లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..167.2లక్షల కోట్లు
14) శ్యామ్ కంప్లి (58211400000000) 58.2లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ .4190లక్షల కోట్లు
15) రాజీవ్ గాంధీ (1980000000000) 1.9లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..137లక్షల కోట్లు
16) హర్షద్ మెహతా (13580000000000) 13.6లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..976లక్షల కోట్లు
17) కేతన్ పరేఖ్ (820000000000) 0.82లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..59లక్షల కోట్లు
18) HD కుమారస్వామి (1450000000000) 1.45లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..104లక్షల కోట్లు
19) లాలూ ప్రసాద్ యాదవ్ (2890000000000) 2.9లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..209లక్షల కోట్లు
20) J M సింధియా (900000000000) 0.9లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..64.8లక్షల కోట్లు
21) కళానిధిమారన్ (1500000000000) 1.5లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..108లక్షల కోట్లు
22) కరుణానిధి (3500000000000) 3.5లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..252లక్షల కోట్లు
23) సురేష్ కల్మాడి (590000000000) 0.59లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..20.8లక్షల కోట్లు
24) జయదీప్ మెలోన్ (18900800000000) 18.9లక్షల కోట్లు యూ ఎస్ డాలర్స్, రూ..1360లక్షల కోట్లు

## అవోప అధ్యక్షుడిగా కొత్త కిరణ్ కుమార్.




లక్సెట్టిపేట , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): లక్సెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండలాల అవొపా యూనిట్ అధ్యక్షుడిగా కొత్త కిరణ్ కుమార్ ను గురువారం సాయంత్రం వాసవి మాత ఆలయ ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అవోపా అధ్యక్షుడు వజ్జల రాజమౌళి మాట్లాడుతూ...... గత ఎంతో కాలంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలొ అవొపా ముందుంటుందని అన్నారు. ఆవోపా నిర్వహించిన ఎన్నికలలో కొత్త కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రతి కార్యక్రమానికి చేదోడు వాదోడు అందించవలసిందిగా సూచించారు. అనంతరం కొత్త కిరణ్ కుమార్ మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతకు శాయశక్తుల న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్, జోనల్ చైర్మన్ పల్లెర్ల శ్రీహరి, మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, మంచిర్యాల అవోప అధ్యక్షుడు శ్రీనివాస్, లక్సెట్టిపేట పూర్వ అధ్యక్షుడు సుదర్శన్, సీనియర్ అవోపా జిల్లా నాయకులు సత్తయ, నరేందుల భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన



హుస్నాబాద్ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలములోని కుందన్ వానిపల్లి మైసమ్మ వాగు తండా గ్రామాలలో వ్యవసాయ ఉద్యాన కన్సల్టెంట్ నాగరాజు,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో రైతులు సాగు చేసిన కూరగాయల పంటలను పరిశీలించారు ఈ సందర్బంగా రైతులతో మాట్లాడుతూ తగిన సలహాలు, సూచనలు రైతులకు అందించారు. మరియు సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వామి రెడ్డి ,శ్రీను ,వెంకటేష్, పొన్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత జాతీ పీత మహాత్మా జ్యోతిబా ఫూలే 198 వ జయంతి వేడుకలు.



వికారాబాద్ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): సమాజంలో కుల వివక్ష అంటరాని తనం పై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసమస్కార్త మహాత్మా జ్యోతిబా ఫూలే.

విద్య లేకపోతె మనిషికి జ్ఞానం లేదు జ్ఞానం లేకపోతె సంపద లేదు సంపద లేకపోతె సమాజంలో గుర్తింపు లేదు అని గొప్ప సందేశాన్ని ఇచ్చిన సంఘ సంస్కర్త బహుజనుల బతుకుల్లో వెలుగు నింపిన మహనీయుడు అణగారిన వర్గాల గొంతుక కుల కులవ్యవస్థ పై పోరాడిన యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురువు మహాత్మా జ్యోతిభా ఫూలే విగ్రహానికి పూలమాలతో ఘనంగా నిర్వహించడం జరిగింది యువత ఫూలే మార్గంలో నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ జేఏసీ జిల్లా నాయకులు ముకుంద నాగేశ్వర్, చేర్క సతయ్య రిటైర్డ్ టీచర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్,బీఎంపీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, బ్రాహ్మణ పల్లి మాజీ ఎంపీటీసీ భీమా నాయక్,అంబేద్కర్ సంగం తాలూకా నాయకులు సాలేటి వెంకట్, రాములు, శంకర్, రమేష్, గణేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రజక కులం సంఘం అధ్యక్షుడిగా కంచర్ల రాజు...!





**నియామక పత్రాన్ని అందించిన గ్రామ రజక కుల సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్...**

చిట్యాల , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): జయశంకర్ జిల్లా చిట్యాల మండలం లోని తిరుమలాపూర్ గ్రామంలో రజక కులం సంఘం సభ్యులందరూ కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో రజక కుల సంఘం గౌరవాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ రజక కుల సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కొత్తగా ఎన్నుకున్న కమిటీలో భాగంగా గ్రామ రజక కుల సంఘం అధ్యక్షుడిగా కంచర్ల రాజు ఉపాధ్యక్షుడిగా నగరపు రాజయ్య ప్రధాన కార్యదర్శిగా కంచర్ల కిష్టయ్య మరియు కంచర్ల తిరుపతి సంయుక్త కార్యదర్శిగా కంచర్ల సదానందం సహాయ కా ర్యదర్శిగా కంచర్ల లక్ష పతి కోశాధికారి కంచర్ల మధు కుమార్ ముఖ్య సలహాదారులు గా కంచర్ల సమ్మయ్య కొము.రయ్య కంచర్ల ఆనందం కార్యవర్గ సభ్యులుగా నగరం భద్రయ్య కంచర్ల సమ్మయ్య కంచర్ల అశోక్ కంచర్ల రాజేందర్ కంచర్ల శ్రీనివాస్ జంగంపల్లి తిరుపతి నగరపు రవీందర్ కంచర్ల ఎల్లయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో గ్రామ రజక కుల సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు లింగాపూర్ గ్రామంలో సన్న బియ్యం ప్రారంభించిన ఏ శ్రీనివాస్ లీడర్ కె జగన్ మోహన్ రావు



రామగుండం , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు లింగాపూర్ గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని అర్షనపెల్లి శ్రీనివాస్ లీడర్ కె జగన్ మోహన్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అండగా నిలబడటం నిత్యావసర వస్తువుల్లో ముఖ్యమైన బియ్యాన్ని ఉచితంగా అందించటం ద్వారా ప్రజలపై అర్థిక బారం తగ్గుతుందని రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతగా ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో లింగాపూర్ కార్యదర్శి రాజ్యలక్ష్మి అడిచేర్ల చంద్రమౌళి కాసర్ల రవి తదితరులు పాల్గొన్నారు

## హుస్నాబాద్ లో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం




హుస్నాబాద్ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతిని మహనీయుల పూలే కమిటీ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చట్టసభలలో విద్య ఉద్యోగ రంగాలలో కేంద్ర ప్రభుత్వం 50% రిజర్వేషన్ కల్పించాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు విద్యా,,ఉద్యోగ, రాజకీయ రంగాలలో అమలు చేయాలని పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు,బీసీ సామాజిక వర్గం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ తర్వాత స్థానిక రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లో బీసీ చైతన్య సదస్సు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్. పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు బొలిశెట్టి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, అన్ని లెక్కలతో కాంగ్రెస్ ప్రభుత్వం నివేదిక తయారు చేసిందని, దీనికి తోడుగా బీసీ సంఘాల నివేదిక కూడా తీసుకుని రేపు చట్టసభలలో న్యాయస్థానాలలో వీగిపోకుండా బీసీలకు న్యాయం జరగాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. సి నాయకులు కోమటి సత్యనారాయణ, వల్లపు రాజు, పున్న సది, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, హుస్నాబాద్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెల్దండి సంతోష్, వరియోగుల అనంత స్వామి పచ్చిమట్ల శ్రీకాంత్, పూదరి శ్రీనివాస్ గౌడ్, వల్లపు రాజు, కన్నోజు రామకృష్ణ, ఎగ్గోజు సుదర్శన చారి, నాంపల్లి సమ్మయ్య, పచ్చిమట్ల రాదా, కోడూరు శ్రీదేవి, నాయిని రజిత, ఎలగందుల శంకర్, బత్తుల చంద్రమౌళి, గాదే పాక రవీందర్, వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఘనంగాజయంతి వేడుకలు...!ఘన నివాళులు అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి..



చిట్యాల , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): జయశంకర్,భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళులు అర్పించారు అనంతరం మారుతి మాట్లాడుతూ యువత జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని కోరారుఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి శైలజ , బీసీ సంఘం నాయకులు భీమనాదుని సత్యనారాయణ మరియు నాయి బ్రాహ్మణ సంఘం తదితరులునాయకులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమాల దిక్సూచి పూలే....

గార్ల , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): గార్ల మండల కేంద్రంలో డిఎస్ఎఫ్ఐ ఆఫీసులో ఘనంగా జ్యోతిరావు పూలే 198వ ఉత్సవాలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ...మహాత్మా పూలే భారతదేశ సామాజిక చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన, అసాధారణమైన వ్యక్తి.1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లా,కట్గన్ గ్రామంలో జన్మించిన మహాత్మా పూలే భారత సామాజిక సంస్కరణల రంగంలో ఒక అసమాన వ్యక్తిగా నిలిచాడని,తన జీవితాన్ని అణగారిన వర్గాల ఉన్నతి, సామాజిక న్యాయం, స్త్రీ విద్య కోసం అంకితం చేశాడని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు మరో శాంతి కుమార్ అన్నారు.కులవ్యవస్థను ఒక అమానవీయ ఆచారంగా పరిగణించి, దీన్ని అమెరికాలోని బానిసత్వంతో పోల్చి, సమాజంలోని అతి పెద్ద దురాచారమని తీవ్రంగా నిరసించాడు.కుల వ్యవస్థ ఒక దోపిడీ సాధనమని తన గులాంగిరి పుస్తకం ద్వారా వివరించాడు. కుల వివక్షతకు వ్యతిరేకంగా 1868లో పూలే తన ఇంటి ఆవరణలోనే ఒక బావిని తవ్వి, ఎలాంటి వివక్ష లేకుండా దాని నుంచి నీరు తీసుకొనే అవకాశాన్ని కల్పించి,అంటరానితనాన్ని ధిక్కరించాడు.పూలే 1840లో సావిత్రిబాయిని వివాహం చేసుకుని, ఆమెను చదివించి, విద్యావంతురాలిగా తీర్చిదిద్దడం ద్వారా స్త్రీ సాధికారతకు మొదటి అడుగు వేశాడు.విద్య లేని సమాజం అజ్ఞానంలో మునిగి ఉంటుందని దృఢంగా విశ్వసించిన పూలే, తన సహచరితో కలిసి దాదాపు 18 పాఠశాలలు స్థాపించి, సమాజంలో విద్యా విప్లవాన్ని తీసుకొచ్చారు.మహాత్మా పూలే కేవలం విద్య, కుల వివక్షత వరకే పరిమితం కాలేదు. ఆర్థిక సమానత్వం కూడా కావాలని, తన పోరాటాన్ని కొనసాగించాడు. రైతుల హక్కుల కోసం కూడా పోరాడాడు,షేతకర్యాచా ఆసూడ్ లో వారి దోపిడీని విమర్శించాడు.పూలే రచనలలో తృతీయ రత్న (1855),గులాంగిరి (1873), మరియు సార్వజనిక సత్య ధర్మ పుస్తక్ 1891 వంటివి సమాజంలో లోతైన చర్చను రేకెత్తించాయి.1890లో తన చివరి రోజుల వరకు, పూలే సమాజ సేవలో నిమగ్నమై ఉన్నాడు. అతని వారసత్వం డా. బి.ఆర్. అంబేద్కర్ వంటి ఉద్ధారకులను ప్రేరేపించిందంటే పూలే జ్ఞానం, సామాజిక చైతన్యం, సమానత్వపు కాంక్ష ఎంతటి గొప్పదో కదా నేటికి సమాజంలో కుల వివక్ష అనేక రూపాల్లో విస్తరించి తన ప్రాబల్యాన్ని చాటుతుంది. నేటికి మహాత్మా పూలే ఆలోచనలు భారత దేశంలో ఆధునిక, సామాజిక ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచాయని మహాత్మా పూలే 199వ జయంతి సందర్భంగా గుర్తు స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాలోత్ శాంతి కుమార్,సేవలాల్ సేన జిల్లా నాయకులు కిషన్ నాయక్,లక్ష్మణ్ నాయక్, డిఎస్ఎఫ్ఐ సంఘం నాయకులు వెంకన్న, యుగంధర్,నరేష్,సందీప్, నరసింహ,ఉదయ్,రాజేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

మన క్రాంతి KR TV
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# పీవీకే 5 మైన్ లో గేట్ మీటింగ్

**హాజరైన ఐ ఎన్ టీ యు సి . సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్.**

భద్రాద్రి కొత్తగూడెం , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): పీవీకే 5మైన్ నందు ఐ ఎన్ టీ యు సి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ అధ్యక్షతన పిట్ సెక్రటరీ చిలక రాజయ్య ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగినది. ఈ గేట్ మీటింగ్ కు ముఖ్య అతిధిగా ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి లో కొత్త మైన్స్ రాకుండా కె సి ఆర్ ప్రభుత్వం అడ్డుకున్నది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో సింగరేణిలో కొత్త ప్రాజెక్ట్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీకే 7 ఓ సి, ఎల్లందు లోని పూస పెల్లి ఓ సి కి పర్మిషన్ తీసుకు రావడం జరిగినది. కార్మిక సమస్యలను పరిష్కారం చేయడంలో కె సి ర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ఐ ఎన్ టీ యు సి యూనియన్ విజ్ఞప్తి మేరకు పెండింగ్ లో వున్న డిపెండెంట్ ల వయసును 35 సంవత్సరాలనుండి 40సంవత్సరాలకు పెంచడం జరిగినది.సింగరేణిలో మహిళలకు ఉద్యోగ అవకాశాలను పెంచడానికి 33%జి ఓ ను తీసుకు రావడం జరిగినది. ఈ జి ఓ ద్వారా అనేక మంది మహిళలు ఉగ్యోగాలు పొందడం జరిగినది. అదేవిదంగా 33%లాభాల వాటాను కార్మికులకు పంచడమే కాకుండా కాంట్రాక్టు కార్మికులకు ఐదువేలు ఇప్పించడం జరిగినది. ఈ విదంగా కార్మికులకు అవసరమైన అనేక మంచి కార్యక్రమాలు చేయడం జరిగినది. సింగరేణిలో పెండింగ్ లో వున్న పేర్ల మార్పిడి, సొంటింటీ కల, పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ ను కార్మికులకు యాజమాన్యమే చెల్లించడం తదితర సమస్యలను తప్పకుండ పరిష్కరిస్తామని కార్మికులకు తెలపడం జరిగినది.ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ పీవీకే 5లో ఏర్పడ్డ ప్రొమోషన్స్ ఖాళీలను కాలయాపన చేయకుండా త్వరగా భర్తీ చేయాలనీ కోరడం జరిగినది. వీకే ఓసీ పర్మిషన్ వచ్చింది కాబట్టి కేజీఎం ఏరియాలో ఏర్పడ్డ ఖాళీలను పీవీకే 5లో వున్న సీనియర్ కార్మికులతో భర్తీ చేసి బేసిక్ ప్రొడక్షన్ ఇవ్వాలని, అదేవిదంగా కేజీఎం ఏరియా,లో ఓ సి మరియు డిపార్ట్మెంట్ లో ఏర్పడ్డ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ ఖాళీలను, అదేవిదంగా కార్పొరేట్ లో మెయిన్ వర్క్ షాప్, సెంట్రల్ వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్ లో ఏర్పడ్డ ఖాళీలను పీవీకే 5టెక్నీషియన్స్ తో భర్తీ చేయాలనీ,కార్మికులకు డ్యూటీలో దెబ్బలు తగిలితే రిపోర్ట్ రాసి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేయించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేయడం జరిగినది. ఈ సమావేశంలో అనేక మంది కార్మికులు ఐ ఎన్ టీ యు సి లో చేరడం జరిగినది. ఈ గేట్ మీటింగ్ కు హాజరైన ఐ ఎన్ టీ యు సి నాయకులు ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లు నర్సింహా రెడ్డి, త్యాగరాజన్, వికాస్ కుమార్,ఆల్ బర్ట్, భీముడు, ఎస్ కె గౌస్,కాల్వ నాగభూషణం, బూటుక రాజేశ్వర్ రావు, సకినాల సమ్మయ్య, మల్లారపు కొమరయ్య, పోశం శ్రీను,జీదుల రాజేశ్వర్ రావు,కె జి శ్రీనివాస్, సైమన్, కల్వల శ్రీనివాస్, ఎం. కనకారావు, నాగార్జున, జి. నవీన్, సాయి ప్రసాద్,పిట్ సెక్రటరీ లు సత్తార్,మోహన్ రెడ్డి,నటరాజ్, చెనిగరపు కుమార్, లెనిన్,వల్లాల సంబమూర్తి, రామ్మోహన్ రావు,వై. శంకర్, ఘన్ శ్యామ్, సీతారాం, వీరన్న, భాను, సిల్ వెరీ. రామస్వామి,వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, సిల్ వెరీ వెంకటేష్,కృష్ణమూర్తి, మధుసూదన్, కాసార్ల సమ్మయ్య, ప్రభాకర్, నర్సింగ రావు, రాజేష్ చారి, వెంకటస్వామి,శ్రీరామ్,పప్పుల వినయ్, రాంబాబు, రాజ్ కిరణ్, నరేష్, ప్రశాంత్, వినయ్, సంతోష్,తీగల. శ్రీనివాస్, రోహిత్,శివకుమార్, రఘురామ్, పవన్ కుమార్ ఎండీ. జమీర్ ఖాన్, అభిషేకం, సకినాల రవి, అప్పలరాజు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఓయూ నుండి డాక్టరేట్ అందుకున్న గిరిజన బిడ్డ బానోతు మురళీకృష్ణ



నెక్కొండ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): మారుమూల గిరిజన తండాల్లో పుట్టి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుండి చరిత్ర విభాగంలో ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ పర్యవేక్షణలో "టెంపుల్ కల్చర్ ఇన్ తెలంగాణ 800-1687 సి ఈ ఏ హిస్టారికల్ పెర్సపెక్టీవ్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు, వరంగల్ జిల్లా నెక్కొండ మండలం టేకులకుంట తండా గ్రామానికి చెందిన బానోతు అమీకి మంగ్య (స్వర్గీయ) దంపతుల కుమారుడు మురళీకృష్ణ చిన్నతనం నుండి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. ఇంటర్, డిగ్రీ కూడా ప్రభుత్వ కాలేజీలో చదువుకున్నాడు, పీజీ ఓయూ క్యాంపస్ లో పూర్తిచేసి ఓయూలోనే పీహెచ్డీ ప్రవేశం పొంది డాక్టరేట్ సాధించారు. ఈ సందర్భంగా చరిత్ర విభాగ అధ్యక్షులు ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ ఇందిరా, డాక్టర్ అరుణ పరిపాటి, డాక్టర్ పి రమేష్ చేతుల మీదగా అందుకోవడం పట్ల బానోతు మురళీకృష్ణను అభినందించారు గిరిజన పేదరిక కుటుంబంలో జన్మించిన కూడా పట్టుదలతో కష్టపడి చదువుకొని డాక్టరేట్ పొందడం పట్ల సంతోషంగా ఉందని మురళీకృష్ణ తెలిపారు.



# ప్రమాణాలతో కూడిన ధాన్యమును మాత్రమే రైస్ మిల్లులకు పంపాలి

**ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్**



ములుగు , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): అబ్బాపూర్ గ్రామంలో మహిళా సంఘాల చే ఏర్పాటు చేయబడ్డ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ , కోశాధికారి ఎలగందుల మోహన్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, ములుగు డి పి ఎం గోవింద్ చౌహాన్ ఏపి ఎం జవహర్ ఐకెపి సెంటర్ నిర్వాహకులు సరిత, స్రవంతి, అక్షయ, పద్మ మరియు రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు



కాటారం , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, దళిత బహుజనుల హక్కుల కోసం పోరాడిన త్యాగ శీలి, మహాత్మా జ్యోతీరావు పూలే, 198,వ, జయంతిని జయశంకర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, కార్యాలయంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ ముఖ్య అతిథులు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు. కామెర గట్టయ్య, మానవ హక్కుల వేదిక జిల్లా ఇంచార్జ్, కర్ణాటకపు సమ్మయ్య, పాల్గొని మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలకు విద్యనందించడానికి, తన భార్యను

మొదటి పంతులమ్మగా నియమించిన మహా సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతీరావు పూలే అని పొగిడారు. అదేవిధంగా

మతోన్మాద సంస్కృతికి వ్యతిరేకంగా బిసి ఎస్సీ దళిత బహుజనులను చైతన్యం చేసి ప్రజలందరికి సమాన హక్కులు

కల్పించాలని పోరాడిన త్యాగ శీలి మహాత్మా జ్యోతీరావు పూలే. రాజ్యాంగ బద్దంగా ప్రభుత్వాలు ఏర్పడినప్పటికీ, ఇప్పటికీ కూడా మనువాద పరిపాలన కొనసాగుతుందని, ప్రజల హక్కులను కాలరాస్తూ, దళిత బహుజనులను అంటరాని తనాన్ని మన ప్రభుత్వాలు అమలు చేస్తూనే ఉన్నాయని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రతీ ఒకరికి విద్య అందాలంటే కార్పోరేట్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేసారు,ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, జిల్లా కమిటీ సభ్యులు దారకొండ శంకర్, జిల్లా కమిటీ సభ్యులు,బూడిద లావణ్య ఎడ్ల పుష్ప మరియు మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా

సభ్యులు, చంద్రగిరి శంకర్, రైతు స్వరాజ్య వేదిక జయశంకర్ జిల్లా కో కన్వీనర్ చల్లగురుగుల సంజీవ్,సభ్యులు

యాస నర్సయ్య, పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# సాంఘీక సమానత్వ సాధనే మహాత్మా ఫూలే కు నిజమైన నివాళి

**సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్.**

భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ):



మహాత్మా జ్యోతిరావ్ ఫూలే మహిళా విద్య కోసం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సకలజనుల సామాజిక న్యాయం కోసం పోరాడారని, సమాజంలో సాంఘిక సమానత్వం సాధించి చూపటమే మహాత్మ జ్యోతిరావ్ పూలేకి నిజమైన నివాళి అవుతుందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ 150 సంవత్సరాలకు పూర్వమే జ్యోతిరావ్ పూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని, అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరపున పోరాడారని వివరించారు. తన భార్య సావిత్రి ఫూలేకి స్వయంగా విద్య నేర్పి, మహిళ ఉద్యమానికి నాయకత్వం వహించేలా చేశారని, ఆయన గొప్ప నిస్వార్థ సంఘ సంస్కర్త, మానవతావాది అని ప్రశంసించారు. సనాతన మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమాలు నడిపారని, అన్ని జాతుల, కులాల వారికి సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం తన జీవితాన్ని ధారపోసారని, ఆయన మహోన్నత సిద్ధాంతాలు మనకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సభా కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)ఎస్.డి.ఎం.సుభాని అధ్యక్షత వహించి మాట్లాడారు. బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధిగా డీ.జీ.ఎం చౌటపల్లి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 15 వేలం పాట

లక్షెట్టిపేట , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): పట్టణంలోని సబ్ జైల్ లో నిరుపయోగంగా ఉన్న కుట్టు మిషన్స్ (విద్య బ్రాండ్) ప్లాట్ ఫామ్ స్కేల్ 300 కేజీ, ఇతర ఇనుప, స్టీల్ సామాగ్రి ఏప్రిల్ 15న ఉదయం 11:30 గంటలకు జైలు ఆవరణలో జిల్లా సబ్ జైళ్ళ అధికారి, అదిలాబాద్ వారి సమక్షంలో వేలం పాటను నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు నిర్ణీత ధరావతు రూపాయలు 525-00 (అక్షరాల అయిదు వందల ఇరవై అయిదు రూపాయలు మాత్రమే) చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం జైలు పర్యవేక్షణాధికారి టి. స్వామి, ఫోన్: 9014847478 సంప్రదించగలరు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో

## మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

లక్షెట్టిపేట , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే 198 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని స్థానిక ఐబీ లో శుక్రవారం బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మోత్కూరి నారాయణ గౌడ్, మండల అధ్యక్షులు బేక్కం సృజన్ కార్యకర్తలతో కలిసి మహాత్మా జ్యోతి రావు పూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. సత్యశోధక్ సమాజ్ పేరిట సమాజంలోని అసమానతలను రూపుమాపి బీ సీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లకు విద్యను అందించిన ఘనత పూలే దంపతులకు దక్కుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ పూలే ఆశయాలను నెరవేర్చేలా సమాజంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. అంతే కాకుండా భారత రాజ్యాంగం ను రచించిన అంబేద్కర్ గురువులలో మహాత్మా జ్యోతి రావు పూలే కూడా ఒకరని చరిత్రను గుర్తు చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిరావు పూలే198వ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించిన

## ట్రైబల్ జర్నలిస్ట్ వర్కింగ్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ లావుడియా రాజు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్



హనుమకొండ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): కేయు కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి సెంటర్లో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ లావుడియా రాజు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనాన్ని ఎండగట్టి, సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవ హక్కులకై ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికై పాటుపడిన ఆదర్శప్రాయుడు, సమ సమాజ స్థాపనలో భావి తరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు జ్యోతిరావు పూలే సేవలను నిరంతరం స్మరించుకుంటూ సమాజంలో ముందుకు సాగాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ లావుడియా రాజు నాయక్ గుగులోత్ సంతోష్ నాయక్ సేవలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్అజ్మీరా సునీల్ నాయక్ భూక్యా నరేష్ బోడ వీరన్న నాయక్ శ్రీనివాస్ నాయక్ గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు



# సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 22 మంది సభ్యులు పోలీసుల ఎదుట లొంగుబాటు



ములుగు జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 22 మంది సభ్యులు ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా పోలీసులు సిఆర్పిఎఫ్ 39 బెటాలియన్ అధికారుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం నిర్వహిస్తున్నటువంటి పోరుకన్నా- ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి కార్యక్రమం ద్వారా ములుగు జిల్లాలో లొంగిపోయినటువంటి మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకుని వివిధ హోదాలో పని చేయుచున్న 22 మంది నిషేధిత సిపిఐ మావోయిస్టులు ఏసీఎం సభ్యులు ముగ్గురు పార్టీ సభ్యుడు ఒక్కరు ఆర్టీసీ కమిటీకి చెందిన 18 మంది మొత్తం 22 మంది శుక్రవారం లొంగిపోవడం జరిగిందని ఆయన అన్నారు. సభ్యులు వెంకటాపురం మండలం యాకన్న గూడెం గ్రామానికి చెందిన మడవి మాస ఏ సీఎం హోదాలో, చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మల్లంపేట గ్రామానికి చెందిన ముచ్చ కి జోగారం ఏసియన్ హోదాలో, చత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని తుమ్మిరిగూడ గ్రామానికి చెందిన తాటి జోగ పువ్వార్తి ఎల్ఓసి డిప్యూటీ కమాండర్, ఏసియన్ హోదాలో పనిచేస్తున్నారు. అని అన్నారు. పూణేమ్ సుక్కు ఇతను 2010లో మావోయిస్టు పార్టీలో చేరి పార్టీ సభ్యుడిగా పని చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా మావోయిస్టు పార్టీ యొక్క కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ అధ్యక్షుడు అయిన కోరం పాపారావు, కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ సభ్యులైన రౌతు హనుమయ్య ,హనుమ మ డవి, వ్యక్తి వెంకన్న, మాససోడి, మడకం దేవా, మడవి జోగ, వీరబోయిన నారాయణ, సోడి మాసు, దూడి జయరాం, మజ్జి విజయ్, షరిటి రవన్న, కొత్తకొండ మజ్జి హైమావతి, కల్లూరి శాంత, కల్లూరి తిరుపతమ్మ, మజ్జి నాగరత్న, మజ్జి తిరుపతమ్మ ,మజ్జి సుశీల సభ్యులు లొంగిపోవడం జరిగిందని అన్నారు. వీరందరూ పోలీసుల యొక్క సమాచారం బియ్యం కూరగాయలు ఇతర వస్తువులు చేరవేసేదని అన్నారు.అజ్ఞాతంలో పనిచేస్తున్నటువంటి సిపిఐ మావోయిస్టు నాయకులు సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోయి తమ కుటుంబంతో ప్రశాంతంగా జీవించాలని లొంగిపోయిన మావోయిస్టులకు జీవన ఉపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల సదుపాయాలు అందిస్తామని ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ పిఎంజి పంచమీలాల్, ములుగు డిఎస్పి రవీందర్, వెంకటాపురం సిఐ కుమార్, పస్ర సీఐ రవీందర్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతి, కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన బార్ అసోసియేషన్ సభ్యులకు సన్మానం




ములుగు జిల్లా , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్): ములుగు జిల్లా న్యాయస్థానం లో జరిగిన బార్ అసోసియేషన్ ఎలక్షన్ లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అడ్వకేట్ వేణుగోపాల చారి , గోవారి కార్యవర్గానికి సన్మానం చేసిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బజారు శ్యాంప్రసాద్ , ఉపాధ్యక్షులు మేకల మహేందర్, కార్యదర్శి ఆర్ బిక్షపతి, కోశాధికారి బానోతు స్వామిదాస్, జాయింట్ సెక్రెటరీ రాజేందర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ రాచర్ల రాజకుమార్, ఈసీ మెంబర్లు మేకల అశోక్, సూర్యం పాల్గొన్నారు

# కొత్తగూడెం ఏరియాలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): కొత్తగూడెం ఏరియా నందు గల రుద్రంపూర్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో తేదీ.11.04.2025 న మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్, అసోసియేషన్ సభ్యులు పెద్ద మొత్తంలో హాజరైన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలతో అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు విచ్చేసారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... వక్తలను ప్రసంశించడం జరిగింది. బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుకు కృషి చేసిన సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం (ఐఆర్ఎస్) కి కృతజ్ఞతలు తెలియజేసారు. జ్యోతిరావు పూలే (1827-1890) ఒక భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త మరియు కార్యకర్త. అణగారిన వర్గాల కోసం పోరాడారని మరియు కుల వివక్ష, లింగ అసమానతలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని, పూలే గారు మహిళల విద్యను ప్రోత్సహించడంలో మరియు సామాజిక సమానత్వం కోసం సత్యశోధక్ సమాజ్ను స్థాపించడంలో బాగా గుర్తుండిపోతారని అన్నారు.

పూలే కుల వివక్ష మరియు అంటరానితనం వంటి సామాజిక దుష్టాలను నిర్మూలించడానికి కృషి చేశారని, అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడారని వారికి విద్యను ప్రోత్సహించడం, మహిళల విద్యను ప్రోత్సహించారని, 1848లో పూణేలో భారతదేశంలోని మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారని, సత్యశోధక్ సమాజ్ సామాజిక సమానత్వం కోసం 1873లో పూలే "సత్యశోధక్ సమాజ్" అనే సంస్థను స్థాపించారని అన్నారు. పూలే ఒక విద్యావేత్త కూడా అని అతను తన విద్య ద్వారా సామాజిక సంస్కరణల కోసం ప్రజలను చైతన్యపరిచాడని అన్నారు.

జ్యోతిరావు పూలే గారిని సామాజిక సంస్కరణ మరియు సమానత్వానికి మార్గదర్శిగా పరిగణిస్తారని, ఆయన సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం మరియు అణగారిన వర్గాల కోసం చేసిన కృషికి ప్రజలు ఆయన్ని గౌరవిస్తారని అన్నారు. అందరం సమానత్వం పాటిస్తూ కలసి కట్టుగా నడుచుకుందామని, అప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, బిసి అండ్ ఓబిసి అసోసియేషన్ బ్రాంచ్ సెక్రెటరీ సకినాల సమ్మయ్య, ఏరియా సెక్రెటరీ వై.రవి, కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ ఏఐటీయూసీ జే.గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ ఐఎన్టియూసి, ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ,ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సమలత, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం(పర్సనల్) బి. శివ కేశవ రావు, డిజిఎం(ఐఈ) ఎన్.యోహాన్, ఐటీ మేనేజర్ కే. శేషశ్రీ, ఇతర అధికారులు మరియు అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగులు, కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ మంజూరు పట్ల హర్షం

## ఎమ్మెల్యే కూనంనేని, రాష్ట్ర మంత్రి తుమ్మల కి కృతజ్ఞతలు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్ దాదా



భద్రాద్రి కొత్తగూడెం , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మైనింగ్ ను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం 300 ఎకరాల్లో యూనివర్సిటీ ఏర్పాటుకు మంజూరు చేయడంలో పట్టు వదలని విక్రమార్కుడిలాగా విశేష కృషి చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మైనింగ్ విద్యార్థులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది అనంతరం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ జిల్లాకు మంజూరు కావడం హర్షనీయమనారు, రాష్ట్ర విద్యార్థులు ఇన్నాళ్లు ఎర్త్ సైన్సెస్ కోర్సు చదవాలంటే సెంట్రల్ యూనివర్సిటీలకు వెళ్లాల్సి వచ్చేదని కొత్తగూడెం లోనే ఈ కోర్సులు అందుబాటులోకి రావడంతో విద్యార్థుల ఇబ్బందులు తీరనున్నాయన్నారు, ఇతర ప్రాంతాలతో పోలిస్తే రాష్ట్రంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ జిల్లాకు మంజూరు కావడంతో అత్యున్నత ప్రమాణాలతో వేలాది మంది విద్య ఉపాధి అవకాశాలు లభించనున్నాయననీ, వేల సంఖ్యలో యువ శాస్త్రవేత్తలు ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ అడ్మిషన్లతో జిల్లాకు జాతీయస్థాయిలో పేరు రాబోతుందని విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తుతోపాటు కొత్తగూడెం ప్రాంతం కూడా ఇంకా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలకు విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండాలని కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ లొ ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేపించారని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ఆయన అన్నారు, ఇదేవిధంగా ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం మంజూరు చేయుటకు కృషిచేసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి, అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వినయ్, సంజయ్, పవన్ సింగ్, రణధీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కు నుంచి రక్తం కారుతుందా..

## అయితే కారణాలు ఇవే..



హెల్త్ న్యూస్ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్): కొందరికి అప్పుడప్పుడు ముక్కు నుంచి రక్తం కారుతుంది. ఎలాంటి దెబ్బ తగలకపోయినా, అనారోగ్య సమస్యలు లేకపోయినా కొందరికి ఉన్నట్లుండి సడెన్‌గా ముక్కు నుంచి రక్తం వస్తుంది. ఈ అనుభవాన్ని చాలా మంది ఎదుర్కొనే ఉంటారు. అయితే ముక్కు నుంచి రక్తం కారడం అన్నది వృద్ధుల్లో సహజమే. కానీ యుక్త వయస్సులో ఉన్నవారికి ఇలా జరుగుతుంటే జాగ్రత్తగా ఉండాల్సిందే అని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. యుక్త వయస్సులో ఉన్నవారికి పలు కారణాల వల్ల ఈ సమస్య వస్తుందని అంటున్నారు. బాగా గట్టిగా ముక్కును రుద్దితే అందులో ఉండే రక్త నాళాలపై అధికంగా ఒత్తిడి పడి అప్పుడు ముక్కు నుంచి రక్తం కారే అవకాశం ఉంటుంది. అలాగే కొందరు ముక్కులో పుల్లలు లేదా పదునైన వస్తువులను పెట్టి తిప్పుతారు. ఇలాంటి చర్యలు అప్పటికప్పుడు ప్రభావం చూపించకపోవచ్చు. కానీ ముక్కులో ఉండే రక్త నాళాలకు తగిలితే మాత్రం అక్కడి నుంచి రక్త స్రావం అవుతుంది.

కారణాలు ఇవి..

ఊపిరితిత్తులు లేదా ఇతర శ్వాసకోశ సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు ఉన్నా కూడా ఇలా కొందరికి ముక్కు నుంచి రక్తం కారుతుంది. సైనస్ ఉండడం, యాక్సిడెంట్ల కారణంగా దెబ్బలు బలంగా తగలడం, వాతావరణంలో ఉండే కాలుష్య కారకాలు, ఫుడ్ అలర్జీల బారిన పడడం, శరీరంలో వేడి అధికంగా ఉండడం, ముక్కులో తరచూ పొడి వాతావరణం ఏర్పడడం, దీర్ఘకాలంగా ముక్కు దిబ్బడతో బాధపడుతుండడం, హైబీపీ, మద్యం అధికంగా సేవించడం, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడడం, పలు రకాల కెమికల్స్, కొకెయిన్ తీసుకోవడం వంటి కారణాల వల్ల కొందరికి అప్పుడప్పుడు ముక్కులో నుంచి రక్తం కారుతుంది.

ఈ జాగ్రత్తలు పాటించాలి..

అయితే చాలా మందికి ఈ సమస్య ఒకటి రెండు సార్లకు మించి రాదు. అలాంటప్పుడు పలు ఇంటి చిట్కాలను పాటిస్తే సరిపోతుంది. ఇందుకు పెద్దగా కంగారు పడాల్సిన పనిలేదు. ముక్కు నుంచి రక్తం కారుతుంటే పలు ఇంటి చిట్కాలు చక్కగా పనిచేస్తాయి. ఈ సమస్య ఎదురైనప్పుడు పటిక బెల్లాన్ని కొంత తీసుకుని నీటిలో కలిపి తాగాలి. దీంతో వెంటనే ముక్కు నుంచి రక్తం కారడం తగ్గుతుంది. ముక్కు నుంచి రక్తం కారుతున్నప్పుడు చాలా మంది ముక్కును పైకి ఎత్తుతారు. దీంతో రక్తం కారడం తగ్గుతుందని అనుకుంటారు. కానీ ఇలా చేయడం వల్ల ఈ రక్తం శ్వాస వ్యవస్థలో చేరే ప్రమాదం ఉంటుంది. కనుక ముక్కు నుంచి రక్తం కారే సమయంలో ముక్కును కిందకు వంచాలి. కారినంత రక్తాన్ని కారనివ్వాలి. మరీ ధారాళంగా కారితే ప్రమాదం. కనుక అలాంటి స్థితిలో వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

నిర్లక్ష్యం వహించకూడదు..

ముక్కు నుంచి రక్తం కారుతున్నప్పుడు దాన్ని ఒత్తి పట్టుకోకూడదు. ఎలాంటి ఒత్తిడిని ముక్కుపై కలిగించకూడదు. అలాగే ముక్కుతో కాకుండా నోటితో శ్వాస తీసుకోవాలి. రక్తం కారడం ఆగిన తరువాత మళ్లీ ముక్కుతో శ్వాస తీసుకోవాలి. ముక్కుపై చల్లని ప్యాక్‌ను ఉంచాలి. దీంతో రక్తం కారడం తగ్గుతుంది. కొందరికి గదిలో వాతావరణం పొడిగా అవడం వల్ల ముక్కులో అలర్జీ వచ్చి రక్తం కారుతుంది. అలాంటప్పుడు హ్యూమిడిఫైర్‌ను వాడితే ఫలితం ఉంటుంది. మెడికల్ షాపుల్లో ఓవర్ ది కౌంటర్ నాసల్ డ్రాప్స్ లభిస్తాయి. వాటిని తెచ్చి వాడుకోవచ్చు. ఈ విధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అయితే మీకు గనక తరచూ ముక్కు నుంచి రక్తం కారుతుంటే కచ్చితంగా డాక్టర్‌ను కలవాలి. అది గుండె సంబంధ సమస్య లేదా క్యాన్సర్ అయి ఉండే అవకాశాలు ఉంటాయి. కనుక అలాంటి స్థితిలో నిర్లక్ష్యం వహించకూడదు.

# ఎండలకు వేడిచేసిందా.. ఇలా చేయండి..

హెల్త్ న్యూస్ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): పటిక బెల్లం లో ఎస్సెన్షియల్ విటమిన్స్, మినరల్స్, ఎమైనో యాసిడ్స్ ఉన్నాయి. బీ12 అనే విటమిన్ ఎక్కువగా నాన్ వెజిటేరియన్ సోర్సెస్ నుండే లభిస్తుంది. ఆ విటమిన్ ఈ పటిక బెల్లం నుండి కూడా లభిస్తుంది. ఇది ఇంకా ఎందుకు పనికొస్తుందో చూద్దాం రండి.
.

### తాజా శ్వాస

భోజనం చేసిన తరువాత మౌత్ వాష్ చేసుకోకపోతే లోపల ఉండే బ్యాక్టీరియా వల్ల నోరు వాసన వస్తుంది. భోజనం తరువాత పటిక బెల్లం కొంచెం చప్పరిస్తే శ్వాస తాజాగా ఉంటుంది. నోరు కూడా ఫ్రెష్ గా ఉంటుంది.



### దగ్గు నుండి రిలీఫ్

జ్వరం వచ్చినా, గొంతులో జర్మ్స్ ఉన్నా దగ్గు వస్తుంది. పటిక బెల్లం లో ఉండే మెడిసినల్ ప్రాపర్టీస్ వలన ఇమ్మీడియెట్ గా దగ్గు తగ్గుతుంది. కొంచెం పటిక బెల్లం తీసుకుని నెమ్మదిగా చప్పరిస్తే దగ్గు నుండి రిలీఫ్ వస్తుంది.

### సోర్ థ్రోట్ కి మంచిది

చల్లని వాతావరణం వల్ల రకరకాల హెల్త్ ప్రాబ్లమ్స్ వస్తాయి, అందులో గొంతు ఇబ్బందిగా మారడం కూడా ఒకటి. పటిక బెల్లం ఇందుకు బాగా పని చేస్తుంది. కొద్దిగా పటిక బెల్లాన్ని మిరియాల పొడి, నెయ్యి తో కలిపి రాత్రి పూట తీసుకోండి.

### హిమోగ్లోబిన్ పెంచుతుంది.

హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే ఎనీమియ, చర్మం పాలిపోవడం, డిజ్జీనెస్, నీరసం, నిస్త్రాణ వంటి వాటితో సఫర్ అవుతారు. పటిక బెల్లం హిమోగ్లోబిన్ లెవెల్స్ పెచడమే కాదు, బాడీలో బ్లడ్ సర్క్యులేషన్ ని రీజెనరేట్ చేస్తుంది కూడా.

### అరుగుదలకి సహాకరిస్తుంది

నోరు ఫ్రెష్ గా ఉండడానికే కాదు పటిక బెల్లం అరుగుదలకి కూడా హెల్ప్ చేస్తుంది. కొద్దిగా సోంపు గింజలతో కలిపి తీసుకుంటే అందులో ఉండే డైజెస్టివ్ ప్రాపర్టీస్ అరుగుదలకి హెల్ప్ చేస్తాయి. భోజనం తరువాత కొద్దిగా పటిక బెల్లం తీసుకునే అలవాటు చేసుకోండి.

### తక్షణ శక్తి

భోజనం తరువాత కొద్దిగా పటిక బెల్లం తీసుకుంటే తక్షణ శక్తి లభించినట్లు ఉంటుంది, బాగా రిఫ్రెషింగ్ గా అనిపిస్తుంది. భోజనం తరువాత ఎవరికైనా కొద్దిగా బద్ధకం గా ఉంటుంది, పటిక బెల్లం ఆ బద్ధకాన్ని తరిమి కొడుతుంది. కొద్దిగా సోంపు గింజలతో కలిపి తీసుకుంటే మీకు మంచి ఎనర్జీ బూస్టర్ లా పని చేస్తుంది.

### ముక్కు నుండి రక్తం కారడం..

ముక్కులో నుండి రక్తం కారడాన్ని కూడా పటిక బెల్లం ఆపుతుందంటే కొద్దిగా ఆశ్చర్యం గానే ఉంటుంది. ముక్కు లో నుండి రక్తం కారుతున్నప్పుడు కొద్దిగా పటిక బెల్లన్ని నీటితో కలిపి తీసుకుంటే వెంటనే రిలీఫ్ వస్తుంది.

### మెదడుకి మంచిది

పటిక బెల్లం మెదడుకి బాగా మేలు చేస్తుంది. జ్ఞాపక శక్తిని పెంచుతుంది. మెంటల్ ఫెటీగ్ ని దూరం చేస్తుంది. రాత్రి నిద్రకి ముందు పటిక బెల్లాన్ని కొద్దిగా వెచ్చని పాలలో కలుపుకుని తాగండి. ఇలా చేస్తే మెమరీ బాగా పెరుగుతుంది.

### బాలింతలకి ఉపయోగం

పటిక బెల్లం బాలింతలకి పాలు పడేలా చేస్తుంది. ఇది యాంటీ డిప్రెసెంట్ గా కూడా పని చేస్తుంది. ఇందులో తీపి తక్కువ, తల్లికి దీని వల్ల ఎలాంటీ హానీ ఉండదు.

### కంటికి మంచిది

పటిక బెల్లం కంటి చూపుకి హెల్ప్ చేస్తుంది. విజన్ ప్రాబ్లమ్స్ రాకుండా, కాటరాక్ట్ రాకుండా పటిక బెల్లం తీసుకోండి. భోజనం తరువాత పటిక బెల్లం కలిపిని నీరు తాగవచ్చు, లేదా రోజంతా ఈ నీటిని కొద్ది కొద్దిగా తాగవచ్చు. ఇందువల్ల మీ విజన్ ఇంప్రూవ్ అవుతుంది, మంచి విజన్ మెయింటెయిన్ అవుతుంది.

# బీపీ వున్నవారు యాలుక్కాయను తింటే ఏమవుతుంది?



హెల్త్ న్యూస్ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): ఏలకులు. ఇవి సుగంధ ద్రవ్యాలలో ముఖ్యమైనవి. వీటిలో పలు ఔషధీయ గుణాలు వున్నాయి. అవేమిటో తెలుసుకుందాము.రాత్రిపూట ఏలకును తిని ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగితే అధిక బరువు, చెడు కొలస్ట్రాల్ తగ్గుతుంది.ఏలకులు తీసుకుంటుంటే రక్తప్రసరణ బాగా మెరుగుపడుతుంది.ఏలకులు రక్తపోటును తగ్గిస్తాయి, శ్వాసను మెరుగుపరుస్తాయి. ఏలకులు తీసుకునేవారిలో నిద్రలేమి సమస్య తగ్గడమే కాకుండా నిద్రలో వచ్చే గురక రాదు.ఏలకులు కిడ్నీలలో ఏర్పడ్డ మలినాలను తొలగించడంలో, కిడ్నీ స్టోన్స్ ఏర్పడకుండా నియంత్రిస్తాయి.చర్మంపై ఏర్పడ్డ నల్లమచ్చలను తగ్గించి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో యాలకులు దోహదపడతాయి.ఏలుక్కాయలు తింటుంటే జుట్టు చిట్లడం, ఊడిపోవడం వంటి సమస్యలు తగ్గి వెంట్రుకలు బలోపేతం అవుతాయి.

# కీరదోసను

## వేసవిలో ఎందుకు తినాలో తెలుసా?



హెల్త్ న్యూస్ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): కీరదోస. వీటిని తీసుకుంటుంటే జీర్ణక్రియ సజావుగానూ, బరువు అదుపులో వుంటుంది. కీరదోసలో 95 శాతం వరకూ నీరు వుంటుంది కనుక శరీరంలో నీటి శాతాన్ని తగ్గకుండా చూస్తాయి.కీరదోసలో విటమిన్ ఎ, విటమిన్ కె, విటమిన్ సి, పొటాషియం, క్యాల్షియం, పీచు పదార్థాలతో పాటు ఎన్నో పోషకాలుంటాయి. కీరదోసలో వుండే క్యాల్షియం ఎముక పుష్టికి దోహదపడుతుంది.కిడ్నీలు, మెదడు పనితీరుకు కూడా కీరదోసలో వుండే పోషకాలు మేలు చేస్తాయి.కీరదోసలో వుండే పీచు పదార్థం పేగు కదలికలను మెరుగుపరిచి మలబద్ధకం దరిచేరకుండా చేస్తుంది.చక్కెర, పిండిపదార్థాలు, క్యాలరీలు తక్కువగా వుండటం వల్ల వీటిని తిన్నప్పటికీ బరువు అదుపులోనే వుంటుంది.కీరదోసలో వుండే సీయూబీ రక్తనాళాల్లో కొవ్వు పూడికలు లేకుండా చేయడంతో గుండెకి ఎంతో మేలు చేస్తుంది.



# క్రీడలు





## ముంబై ఇండియన్స్ స్టార్‌పై ఏడాది నిషేధం.. సారీ చెప్పినా సరే..

స్పోర్ట్స్ న్యూస్ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): సౌతాఫ్రికా ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్



ఆటగాడు కార్బిన్ బాష్ పై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు నిషేధం విధించింది. పాకిస్తాన్ సూపర్ లీగ్ లో పాల్గొనకుండా ఏడాది పాటు బ్యాన్ చేసింది. ఇందుకు సంబంధించి పీసీబీ అధికారిక ప్రకటన విడుదల చేసింది.

కాగా పీఎస్ఎల్-2025 సీజన్‌కు గానూ పెషావర్ జల్మీ ఫ్రాంఛైజీ బాష్‌ను జట్టులోకి తీసుకుంది. దీంతో జట్టుతో అతడు కాంట్రాక్ట్ కుదుర్చుకున్నాడు. నిజానికి ఈ ప్రొటీస్ పేసర్ ముందు నుంచి ఐపీఎల్ వైపే మొగ్గు చూపాడు. కానీ మెగా వేలం-2025లో అతడిని ఎవరూ కొనలేదు.

అలా అదృష్టం వరించింది..

అయితే, సహచర ఆటగాడు లిజాడ్ విలియమ్స్ గాయం కారణంగా ఐపీఎల్-2025కి దూరం కావడంతో.. బాష్‌ను అదృష్టం వరించింది. ముంబై ఇండియన్స్ జట్టు విలియమ్స్ స్థానంలో బాష్‌ను ఎంపిక చేసింది. అయితే, ఐపీఎల్ జరుగుతున్న సమయంలోనే పీఎస్ఎల్ కూడా నిర్వహించాలనే పీసీబీ నిర్ణయం వల్ల బాష్ వంటి విదేశీ ఆటగాళ్లకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

ఐపీఎల్ లేదంటే పీఎస్ఎల్.. ఈ రెండింటిలో ఏదో ఒకటి మాత్రమే ఆడేందుకు వీలు పడుతుంది.. కాబట్టి సహజంగానే డబ్బుకు డబ్బు.. పేరుకు పేరు వచ్చే ఐపీఎల్‌కే ఓటు వేసిన బాష్.. పీఎస్ఎల్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. ఈ నేపథ్యంలో అతడికి పీసీబీ నోటీసులు జారీ చేసింది.

సారీ.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా

ఇందుకు బదులుగా.. "విజయవంతమైన, వివిధ దేశాల టీ20 లీగ్‌లలో భాగమైన ముంబై ఇండియన్స్ వంటి మేటి ఫ్రాంఛైజీ ఆఫర్‌ను కాదంటే.. నాకు భవిష్యత్తులో మళ్లీ ఈ అవకాశం రాకపోవచ్చు. అందుకే పెషావర్ జల్మీ నుంచి వైదొలిగాను" అని బాష్ వివరణ ఇచ్చాడు. అయితే, పీసీబీ మాత్రం అతడిపై ఏడాది పాటు వేటు వేస్తూ నిర్ణయం తసీఉకుంది.

"ఈ ఆల్‌రౌండర్‌పై ఏడాది కాలం నిషేధం విధిస్తున్నాం. వచ్చే ఏడాది పాకిస్తాన్ సూపర్ లీగ్ సెలక్షన్‌కు అతడు అర్హత పొందలేడు" అని పీసీబీ తమ ప్రకటనలో పేర్కొంది. కాగా లీగల్ నోటీసులు అందుకున్న సమయంలోనే బాష్.. "నా నిర్ణయం పట్ల నాకూ పశ్చాత్తాపంగానే ఉంది. అందుకే పాకిస్తాన్ ప్రజలకు, పెషావర్ జల్మీ అభిమానులకు క్షమాపణలు చెబుతున్నా.

నా చర్యల వల్ల మీ మనసు బాధపడి ఉంటుందని తెలుసు. అయితే, నా భవిష్యత్తు గురించి కూడా ఆలోచించుకోవాలి. త్వరలోనే పీఎస్ఎల్‌లో పునరాగమనం చేసేందుకు ఎదురుచూస్తున్నా" అని బహిరంగంగానే క్షమాపణలు చెప్పాడు. కానీ పీసీబీ మాత్రం ఈ మేరకు నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

కాగా ఏప్రిల్ 11 నుంచి పీఎస్ఎల్ ప్రారంభం కానుంది. కాగా ఐపీఎల్‌లో 30 ఏళ్ల బాష్ ఇంతవరకు అరంగేట్రం చేయలేదు. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ సందర్భంగా మాత్రం సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా వచ్చి రిషభ్ పంత్ క్యాచ్ అందుకున్నాడు. అయితే, సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో అతడు ముంబైకి ఆడుతుండటం గమనార్హం. ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2025లో ముంబై ఇప్పటికి ఐదు మ్యాచ్‌లు ఆడి కేవలం ఒకటే గెలిచింది.

## రష్మిక 'హ్యాట్రిక్'

స్పోర్ట్స్ న్యూస్ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్న హైదరాబాద్ టెన్నిస్ క్రీడాకారిణి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక బిల్లీ జీన్ కింగ్ కప్ మహిళల టీమ్ టోర్నీలో అదరగొడుతోంది. ఆసియా ఓసియానియా గ్రూప్-1లో భాగంగా గురువారం హాంకాంగ్‌తో జరిగిన మూడో లీగ్ మ్యాచ్‌లో భారత జట్టు 2-1తో గెలుపొందింది. ఈ టోర్నీలో భారత్‌కిది రెండో విజయం. హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ సింగిల్స్‌లో ఒక మార్పు చేసింది.



న్యూజిలాండ్, థాయ్‌లాండ్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో బరిలోకి దిగిన హైదరాబాద్ ప్లేయర్ సహజ యామలపల్లి స్థానంలో గుజరాత్‌కు చెందిన వైదేహి చౌధరీకి అవకాశం ఇచ్చారు. తొలి మ్యాచ్‌లో పోటీపడ్డ వైదేహి 2 గంటల 3 నిమిషాల్లో 7-6 (10/8), 6-1తో హెూ చింగ్ వుపై గెలిచి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది. రెండో మ్యాచ్‌లో బరిలోకి దిగిన శ్రీవల్లి రష్మిక 7-6 (8/6), 2-6, 6-3తో హాంగ్ యి కొడీ వోంగ్‌ను ఓడించి భారత్‌కు 2-0తో విజయాన్ని ఖరారు చేసింది. 2 గంటల 27 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక ఎనిమిది ఏస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తొలి సర్వ్‌లో 43 పాయింట్లు సాధించిన రష్మిక రెండో సర్వ్‌లో 14 పాయింట్లు సంపాదించింది. తన సర్వీస్‌ను నాలుగుసార్లు కోల్పోయిన రష్మిక, ప్రత్యర్థి సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో, థాయ్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రష్మిక సింగిల్స్‌లో విజయం అందుకుంది. ఫలితం తేలిపోవడంతో నామమాత్రమైన మూడో మ్యాచ్‌లో అంకిత రైనా-ప్రార్థన తొంబారే (భారత్) జోడీ పోరాడినా చివరకు విజయానికి దూరమైంది. 2 గంటల 2 నిమిషాలపాటు జరిగిన డబుల్స్ మ్యాచ్‌లో అంకిత-ప్రార్థన ద్వయం 7-6 (7/2), 3-6, 11-13తో 'సూపర్ టైబ్రేక్'లో యుడైస్ చోంగ్-హాంగ్ యి కొడీ వోంగ్ జంట చేతిలో ఓడిపోయింది.

## వినేశ్‌కు రూ. 4 కోట్ల ప్రైజ్‌మనీ

స్పోర్ట్స్ న్యూస్ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్



):పారిస్ ఒలింపిక్స్‌లో అధిక బరువు కారణంగా అనర్హతకు గురైన భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు హరియాణా రాష్ట్ర ప్రభుత్వం భారీ నగదు బహుమతి అందించనుంది. 2024 విశ్వక్రీడల మహిళల 50 కేజీల విభాగంలో వినేశ్ ఫొగాట్ ఫైనల్‌కు చేరగా... తుదిపోరుకు ముందు నిబంధనల విరుద్ధంగా నిర్ణీత బరువు కంటే 100 గ్రాములు ఎక్కువ ఉందనే కారణంతో ఆమెపై అనర్హత వేటు పడింది. దీంతో వినేశ్ పారిస్ ఒలింపిక్స్ నుంచి రిక్తహస్తాలతో వెనుదిరిగింది.

తదనంతర పరిణామాల మధ్య రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించి రాజకీయాల్లో చేరిన వినేశ్... హరియాణాలోని జులానా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్‌పై అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచింది.

కాగా... ఒలింపిక్స్ ఫైనల్ చేరిన వినేశ్‌ను రజత పతకం గెలిచిన ప్లేయర్‌గానే భావిస్తామని గతంలోనే హరియాణా ప్రభుత్వం ప్రకటించింది. అందుకు తగ్గట్లే ఆమెకు పురస్కారం అందిస్తామని వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వ క్రీడా పాలసీ ప్రకారం వినేశ్‌కు 3 ఆఫర్లు కేటాయించగా... అందులో వినేశ్ రూ. 4 కోట్ల నగదు బహుమతిని ఎంచుకున్నట్లు సమాచారం.

ఈ మేరకు క్రీడా మంత్రిత్వ శాఖకు ఆమె తన నిర్ణయాన్ని వెల్లడించింది. ఒలింపిక్స్‌లో రజతం గెలిచిన అథ్లెట్లకు హరియాణా ప్రభుత్వం... రూ. 4 కోట్ల ప్రైజ్‌మనీ, గ్రూప్-1 ఉద్యోగం, షెహ్రీ వికాస్ ప్రాధికారణ్ ఇంటి స్థలం రూపంలో మూడు ఆఫర్లను ప్రకటించడం ఆనవాయితీ. అందులో అథ్లెట్లు ఎంపిక చేసుకున్న దాన్ని వారికి కేటాయిస్తారు. మార్చి నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో వినేశ్ ఈ అంశాన్ని గుర్తుచేసింది. 'వినేశ్ దేశానికి గర్వకారణం అని ముఖ్యమంత్రి గతంలో అన్నారు. రజత పతక విజేతతో సమానంగా సత్కరిస్తామని మాటిచ్చారు. డబ్బు ముఖ్యం కాదు... కానీ ఇది గౌరవానికి సంబంధించిన విషయం. ఇప్పటి వరకు సీఎం హామీ నెరవేరలేదు' అని వినేశ్ పేర్కొంది. దీంతో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆమెకు నగదు పురస్కారం ఇవ్వాలని నిర్ణయించింది.

## క్వార్టర్ ఫైనల్లో బోపన్న జోడీ

స్పోర్ట్స్ న్యూస్ , ఏప్రిల్ 11(క్రాంతిన్యూస్ ): భారత టెన్నిస్ డబుల్స్ దిగ్గజ ప్లేయర్ రోహన్ బోపన్న మోంటెకార్లో ఓపెన్ మాస్టర్స్ సిరీస్-1000 టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. అమెరికా రైజింగ్ స్టార్ బెన్ షెల్టన్‌తో జత కట్టి ఈ టోర్నీలో బరిలోకి దిగిన బోపన్న ప్రిక్వార్టర్ ఫైనల్లో మూడో సీడ్ సిమోన్ బొలెలీ-ఆండ్రియా వావాసోరి (ఇటలీ) జోడీకి షాక్ ఇచ్చాడు. 96 నిమిషాలపాటు జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో బోపన్న-షెల్టన్ ద్వయం 2-6, 7-6 (7/4), 10-7తో 'సూపర్ టైబ్రేక్'లో బొలెలీ-వావాసోరి జోడీని బోల్తా కొట్టించింది.



మూడు ఏస్‌లు సంధించిన బోపన్న-షెల్టన్ ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తమ సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయిన ఈ ఇండో-అమెరికన్ జంట ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేసింది. క్వార్టర్ ఫైనల్లో మాన్యుయెల్ గినార్డ్ (ఫ్రాన్స్)-రొమైన్ అర్నియోడో (మొనాకో)లతో బోపన్న-షెల్టన్ తలపడతారు. ఈ ఏడాది ఏడో టోర్నీలో ఆడుతున్న బోపన్న ప్రస్తుతం మోంటెకార్లో ఓపెన్‌లో, దోహా ఓపెన్‌లో మాత్రమే క్వార్టర్ ఫైనల్ చేరుకున్నాడు.

### సాకేత్-రామ్‌కుమార్ జంట పరాజయం

మాడ్రిడ్ ఓపెన్ ఏటీపీ చాలెంజర్-100 టెన్నిస్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో భారత క్రీడాకారుల కథ ముగిసింది. భారత డేవిస్ కప్ జట్టు సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ సాకేత్ మైనేని, హైదరాబాద్ ప్లేయర్ అనిరుధ్ చంద్రశేఖర్, భారత ప్లేయర్ సిద్ధాంత్ బంతియా వేర్వేరు భాగస్వాములతో ఈ టోర్నీలో పోటీపడ్డారు.

స్పెయిన్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో గురువారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాకేత్-రామ్‌కుమార్ రామనాథన్ (భారత్) జంట 2-6, 4-6తో మూడో సీడ్ ఫ్రాన్సిస్కో కబ్రాల్ (పోర్చుగల్)-లుకాస్ మిడ్లెర్ (ఆస్ట్రియా) జోడీ చేతిలో ఓడిపోయింది. మరో క్వార్టర్ ఫైనల్లో అనిరుధ్ (భారత్)-డేవిడ్ వేగా హెర్నాండెజ్ (స్పెయిన్) జోడీ 4-6, 2-6తో ఇనిగో సెర్వాంటెస్ (స్పెయిన్)-డెనిస్ మొల్చనోవ్ (ఉక్రెయిన్) జంట చేతిలో పరాజయం పాలైంది. మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో సిద్ధాంత్ బంతియా (భారత్)-అలెగ్జాండర్ డాన్‌స్కీ (బల్గేరియా) ద్వయం 6-7 (2/7), 6-7 (4/7)తో ఒర్లాండో లుజ్ (బ్రెజిల్)-అల్బానో ఒలివెట్టి (ఫ్రాన్స్) జంట చేతిలో ఓటమి పాలైంది. క్వార్టర్ ఫైనల్లో ఓడిన సాకేత్, అనిరుధ్, సిద్ధాంత్ జోడీలకు 1,470 యూరోల (రూ. 1 లక్ష 42 వేలు) చొప్పున ప్రైజ్‌మనీతోపాటు 20 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# దర్శకుడిగా తొలి సినిమా.. ఎంతో భయంగా ఉంది: హృతిక్ రోషన్



హీరోగా విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు స్టార్ హీరో హృతిక్ రోషన్ . ఇప్పుడీ హీరో దర్శకుడిగా మారనున్న విషయం తెలిసిందే. 'క్రిష్ 4'కు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనిపై ఓ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. ఎంతో భయంగా ఉందన్నారు.

"నాకు దర్శకత్వంపై మొదటినుంచి ఆసక్తి ఉంది. కానీ, ఇప్పుడు భయపడుతున్నాను. మళ్లీ కొత్తగా స్కూల్‌కు వెళ్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే ఇది నాకు పూర్తి భిన్నమైన రంగం. దర్శకుడు అంటే ఎన్నో సవాళు ఉంటాయి. ఎన్నో పరిశోధనలు చేయాలి. భవిష్యత్తులో ఎందుకు దీన్ని ఎంచుకున్నానా అని కూడా అనిపిస్తుంది. ఇలాంటివి ఎన్నో ఎదుర్కోవాలి. అన్నిటికీ సిద్ధపడే దర్శకుడిగా అడుగులు వేస్తున్నా. ఎప్పుడూ మీ ప్రేమను గుర్తుంచుకుంటాను" అని తెలిపారు.

ఇక హృతిక్ ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి దీనికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇందులో హృతిక్ త్రిపాత్రాభినయంలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. హీరో పాత్రతో పాటు విలన్‌గానూ కనిపించనున్నారట. బాలీవుడ్‌లోని అగ్ర నటీనటులు ఇందులో భాగం కానున్నారట. ప్రీతి జింటా, ప్రియాంక చోప్రా, వివేక్ ఒబెరాయ్, రేఖ ఇందులో నటించనున్నట్లు బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అలాగే ఓ కీలక పాత్రలో నోరా ఫతేహి కనిపించనున్నట్లు సమాచారం.

# మిమ్మల్ని చూస్తుంటే భయంగా ఉంది



సోషల్‌మీడియా వేదికగా నెగెటివిటీని వ్యాప్తి చేసే వారిపై నటి త్రిష అసహనం వ్యక్తంచేశారు. వారిది విషపూరితమైన స్వభావం అని పేర్కొన్నారు. ఇతరులపై బురద జల్లడమే వారి పనన్నారు. "విషపూరితమైన వ్యక్తులు.. అసలు మీరెలా జీవిస్తున్నారు? మీకు ప్రశాంతంగా నిద్ర ఎలా పడుతుంది? ఖాళీగా కూర్చొని ఇతరులను ఉద్దేశించి సోషల్‌మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడమేనా మీ పని? మిమ్మల్ని చూస్తుంటే నిజంగా భయమేస్తుంది. మీతోపాటు జీవించే వారి విషయంలో బాధగా అనిపిస్తుంది. నిజం చెప్పాలంటే మీది పిరికితనం. ఆ దేవుడు ఆశీస్సులు మీకు ఉండాలని కోరుకుంటున్నా" అని త్రిష ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు.

త్రిష ఈవిధమైన పోస్టులు పెట్టడం ఇదేమీ తొలిసారి కాదు. తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే వారిపై గతంలోనూ ఆమె మండిపడ్డారు. వారి ప్రవర్తన ఏమీ బాలేదన్నారు. అలాంటి వారి మాటలు పట్టించుకోనని చెప్పారు. ఉన్నట్టుండి త్రిష ఈవిధంగా పోస్టు పెట్టడానికి కారణం లేకపోలేదు. ఆమె నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ఆమె రోల్‌ను కొంతమంది మెచ్చుకుంటున్నారు. ఆమె అందంగా కనిపించారని అంటున్నారు. మరికొంతమంది మాత్రం ఆమె యాక్టింగ్ ఏమీ బాలేదంటున్నారు. తమిళం తెలిసినప్పటికీ సినిమాలోని తన పాత్రకు వేరే వారితో డబ్బింగ్ చెప్పించడం ఏమిటని ఆమెను ప్రశ్నిస్తున్నారు. ఈమేరకు ఆమె గురించి నెగెటివ్ పోస్టులు పెడుతున్నారు.

# ఇళయరాజా మ్యాజిక్.. 'షష్టిపూర్తి' నుంచి మరో మెలోడీ రిలీజ్




సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధానపాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'షష్టిపూర్తి'.'లేడీస్ టైలర్'తో సందడి చేసిన ఆ ఇద్దరూ, 38 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసి కనిపించనున్న చిత్రమిది. పవన్ ప్రభ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో రూపేశ్, ఆకాంక్ష సింగ్‌లు నటిస్తున్నారు. అగ్ర సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మెలోడీ పాటను విడుదల చేశారు. 'ఇరు కనులు మెరిసే మొదటి చూపులో' అంటూ సాగే ఈ పాటను ఎస్‌పీ చరణ్ ఆలపించారు.

# జూన్‌లో రానున్న 'కన్నప్ప'



మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడు. ఈ సినిమాలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, అక్షయ్‌కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. ఈ చిత్రాన్ని జూన్ 27న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని, ముఖ్యంగా పాటలు చక్కటి ప్రజాదరణ పొందాయని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాలో అక్షయ్‌కుమార్, కాజల్ అగర్వాల్ శివపార్వతులుగా కనిపించనున్నారు. ప్రభాస్ రుద్రుడి పాత్రను పోషిస్తున్నారు. భారీ స్థాయిలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నామని మంచు విష్ణు తెలిపారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మించారు.



# మరో స్పెషల్ సాంగ్‌తో సర్‌ప్రైజ్ చేసిన తమన్నా..

బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'రైడ్ 2'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రాజ్ కుమార్ గుప్తా తెరకెక్కిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో తమన్నా ఓ స్పెషల్ సాంగ్‌లో కనిపించనున్నారు. తాజాగా చిత్రబృందం 'నషా నషా..' అంటూ సాగే ఆ పాటను విడుదల చేసింది. ఇందులో తమన్నా తన హుషారైన స్టెప్‌లతో యూత్‌ను ఆకట్టుకుంటున్నారు.

# ఆస్కార్ అవార్డుల్లో కొత్త కేటగిరీ.. 'ఆర్ఆర్ఆర్'కు దక్కిన గౌరవం




లనచిత్ర రంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే అవార్డు ఆస్కార్. ఇప్పుడు ఇందులో మరో కేటగిరీ యాడ్ అయింది. ఇకపై 'స్టంట్ డిజైన్' జాబితాలోనూ అవార్డులు ఇవ్వనున్నట్లు అకాడమీ అధికారికంగా వెల్లడించింది. 2027 నుంచి విడుదల కానున్న చిత్రాలను ఈ జాబితాలో ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు. ఈ విషయంపై అకాడమీ నిర్వాహకులు మాట్లాడుతూ.. "సినిమా ప్రారంభం నుంచి చిత్ర నిర్మాణంలో 'స్టంట్ డిజైన్' భాగంగా మారింది. సృజనాత్మకత కలిగిన కళాకారులను ఈ కేటగిరీలో వినూత్నంగా గౌరవించడం మాకు గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు. 100వ అకాడమీ అవార్డుల్లో ఈ జాబితాను అధికారికం చేయనున్నట్లు తెలిపారు. దీనిపై సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**'ఆర్ఆర్ఆర్'కు దక్కిన గౌరవం..**

తాజాగా ఆస్కార్ కొత్త జాబితాను ప్రకటించే క్రమంలో ఒక పోస్టర్ విడుదల చేసింది. అందులో 'ఆర్ఆర్ఆర్' ఇమేజ్‌ను ఉపయోగించింది. హాలీవుడ్ సినిమాల సరసన మన 'ఆర్ఆర్ఆర్'ను చేర్చడం విశేషం. మూడు సినిమాల పోస్టర్లతో ఆస్కార్ 'స్టంట్ డిజైన్' గురించి వెల్లడించింది. 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్', 'ఆర్ఆర్ఆర్', 'మిషన్ ఇంపాజిబుల్' సినిమాల్లోని స్టంట్‌ల ఇమేజ్‌లతో దీన్ని ప్రకటించింది. దీంతో తెలుగు ఆడియన్స్ ఆనందిస్తున్నారు. ఇది మన భారతీయ సినిమాకు దక్కిన గౌరవమంటూ కామెంట్స్ పెడుతున్నారు. రాజమౌళి దర్శకత్వంలో రామ్‌చరణ్, ఎన్టీఆర్ నటించిన 'ఆర్ఆర్ఆర్'లోని 'నాటు నాటు' పాటకు ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీ ఆస్కార్ సాధించిన విషయం తెలిసిందే.

**100 ఏళ్ల నిరీక్షణ ఫలించింది : రాజమౌళి**

ఆస్కార్‌లో కొత్త కేటగిరీపై రాజమౌళి స్పందించారు. "100 ఏళ్ల నిరీక్షణ ఫలించింది. 2027 నుంచి విడుదలయ్యే చిత్రాలకు కొత్తగా స్టంట్ డిజైన్‌లోనూ అవార్డులు రానున్నాయి. దీన్ని సాధ్యం చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు" అని పోస్ట్ పెట్టారు. దీని పోస్టర్‌లో 'ఆర్ఆర్ఆర్' విజువల్ చూసి ఎంతో సంతోషమేసినట్లు తెలిపారు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com